RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 251 సోమవారం జూలై 7 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# లక్షల్లో జీతాలు

# అయినా చేతివాటంచూపిస్తున్న కోదాడ

**-లక్షల్లో జీతాలు ఆ పైన చేతివాటం చూపిస్తున్న కోదాడ రవాణా శాఖ అధికారులు**

**-లక్షల్లో జీతం ఆ పై చేతి వాటం చూపిస్తున్న సూర్యాపేట జిల్లా కోదాడ రవాణా శాఖ తనిఖీ కేంద్ర సిబ్బంది...?**

**-కాసులు కొడితేనే రైట్ టూ రైట్ లేదా తప్పని తిప్పలు వాహనదారులకి...?**

**- ప్రభుత్వాలు మారుతున్నాయి ఎన్నో కార్యాలయాలలో ఏసీబీ దాడులు జరుగుతున్నాయి అయినా మారని కోదాడ రవాణా శాఖలో అధికారుల తీరు**




మనప్రజాప్రతినిధి//తెలుగు దినపత్రిక:వారు వివరణ కోరగా అది ఒక ప్రభుత్వం చెక్పోస్ట్ అక్కడ ఏదో అక్రమంగా వసూళ్లు చేసి సొంత జేబులో వేసుకున్నామ అన్నట్లుగా కస్సు బుస్సులాడుతున్నారు ఇక్కడ ఎలాంటి అక్రమ వసూళ్ళు జరగట్లేదు అని చెక్పోస్ట్ ఇంచార్జీలు కోదాడ రవాణా శాఖ తనిఖీ కేంద్రంలో పేపర్స్ చూడరు బండి లారీ టైర్లు పసికట్టి మరీ నోటు తీసుకుంటారు...? పిండి కొద్ది రొట్టె అన్నట్లుగా వాహనం సైజుని బట్టి నోటు రేటు పెరుగుతుంది...? స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం జూలై 6

లక్షల్లో జీతం ఆ పై చేతి వాటం చూపిస్తున్న సూర్యాపేట జిల్లా కోదాడ రవాణా శాఖ తనిఖీ కేంద్రం సిబ్బంది కాసులు కొడితేనే రైట్ టూ రైట్ లేదా తప్పని తిప్పలు వాహనదారులకి. తనిఖీలు లేవు ఇ ఈ కేంద్రంలో కాని అధికారులు.ప్రభుత్వాలు మారుతున్నాయి ఎన్నో కార్యాలయాలలో ఏసీబీ దాడులు జరుగుతున్నాయి అయినా మారని రవాణా శాఖలో కొందరు అధికారుల తీరు. కోదాడ రవాణా శాఖ తనిఖీ కేంద్రంలో పేపర్స్ చూడరు లారీ టైర్లు పసికట్టి మరీ నోటు తీసుకుంటారు. పిండి కొద్ది రొట్టె అన్నట్లుగా వాహనం సైజుని బట్టి నోటు రేటు పెరుగుతుంది. వాహనాన్ని బట్టి రేటు..? తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్ కు ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు వచ్చే వాహనాలకు ఖాళీ వాహనమైన... ముడుపులు



ఇవ్వాల్సిందే... వాహనదారులలో పెరుగుతున్న అసంతృప్తి.సిబ్బంది తీరుపై.. తెలంగాణ మొత్తం విస్తృత చర్చ. పట్టించుకోని ప్రత్యేక యంత్రాంగాలు.వాహనదారులను జలగల్లా పిక్కు తింటున్న... చెక్ పోస్ట్ పై చర్యలు తీసుకోరా..? తెలంగాణ సరిహద్దులలో ఉన్న సూర్యాపేట జిల్లా కోదాడ ఆర్టీఏ చెక్పోస్ట్ సిబ్బంది అవినీతికి అంతు పంతు లేకుండా పోతుంది. ఖాళీగా వెళ్లే లారీ అయినా ఆటో అయినా 300 నుండి 500 వరకు అదే అధిక లోడుతో వెళితే 500 నుండి 1000 వెయ్యి రూపాయలు వరకు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతుండటం కోదాడ ఆర్టీఏ చెక్పోస్ట్ ఒకరోజు ఆదాయం మాటల్లో చెప్పాలంటే 100000 రూపాయల నుండి 200000 వరకు ఆదాయం ఉంటుంది ఇక్కడ అంతా ప్రైవేటు వ్యక్తులను ఎంచుకొని అవినీతి రాజ్యాన్ని ఏలుతున్నారు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. అక్రమ రవాణా మాఫియా వ్యాపారాలను అడ్డుకోవాల్సిన చెక్ పోస్ట్ సిబ్బంది సరిగా తనిఖీలు చేయకుండా అక్రమ వసూళ్లకు పెద్దపీట వేస్తున్నారని స్థానికులు సైతం ఆరోపిస్తున్నారు.ఏసీబీ విజిలెన్స్ కచ్చితంగా సూర్యాపేట జిల్లా కోదాడ ఆర్టీఏ చెక్ పోస్ట్ పై దృష్టి సారించాలని పలు లారీ యూనియన్ ల డ్రైవర్లు కోరుతున్నారు... అతి త్వరలో మీ ముందుకు మరో ఎపిసోడ్ 2 లో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో

